# స్నేహితుడా...!

**A**

ఆడల్ట్స్ ఓన్లీ కథ!

గవర ఈశ్వరరావు



''రండి...సుధాకర్!''

సుధాకర్‌ని తీయగా ఁహ్వానించింది శ్రీవల్లి.

''ఏవిటీ...రెండు రోజు ్నంచీ రావటం లేదు!?''

అంటూ కుర్చీని ముందుక తోసింది.

కుర్చీలో కూర్చున్నాడు సుధాకర్. ''ఆ ఏమీ లేదు...కొద్దిగా ఆఫీసు పని ఎక్కువైంది''

''ఊ...వస్తే నాకేంటి...రాకపోతే కేంటి...ఇంకా మీరొస్తే కాఫీ చెయ్యడం నాకు కాస్త ఎక్కువ పని'' ింగ్‌గా అంటూ వంటింట్లోకి వెళ్ళింది శ్రీవల్లి.

శ్రీవల్లి మాటల్లో ఏదో తీయదనం.. అంతకు మించి ఆమెలో ఏదో ఆకర్షణ!...ఆ తెలీని ఆకర్షణే సుధాకర్‌ని ఆ ఇంటికి మళ్ళీ, మళ్ళీ లాక్కొస్తుంటుంది.

కళ్ళలో ఏదో మెరుపు, నడకలో వయ్యారం, అంతకు రెట్టింపుగా వుండే ఆమె వలపు మాటలు ...చిలిపి చేష్టలు..వెరసి ఇవన్నీ సుధాకర్‌కిష్టం!!

''ఊ...కాఫీ తీస్కోండి''

కాఫీని ఎదురుగా వున్న టీపాయ్ మీద పెట్టింది శ్రీవల్లి.

కాఫీ కప్పుని అందుకున్నాడు సుధాకర్.

''స్టౌ ఆపేసి వస్తా వుండండి!''

అంటూ మళ్ళీ వంటింటి వైపు దారి తీసింది శ్రీవల్లి.

సుధాకర్ కాఫీని నెమ్మదిగా 'సిప్' చేస్తూ ఆమె వెళ్ళిన వైపే చూస్తున్నాడు.

మీద సన్నని నడుము.. ఆపై మళ్లీ విశాలంగా వున్న వీపు... బలంగా కనిపిస్తున్న గుండ్రటి భుజాలు...

''ఏవిటీ అంత డీప్‌గా ఆలోచిస్తున్నారు? ఎనీ ప్రాబ్లెమ్?'' అంది శ్రీవల్లి ఆలోచనల్ని చెదరగొడ్తూ.

''ఆ చిన్న ప్రాబ్లెమ్..కాదు కాదు కాస్త పెద్ద ప్రాబ్లెమే!'' అన్నాడు సుధాకర్.

కాసేపు కూర్చొని వెళ్ళిపోయాడు సుధాకర్.

వెళ్ళి, ఆఫీసులో కూర్చున్నాడన్న మాటే గాని...మెదడులో ఏదో ఆలోచనల పరంపర! ఆ ఆలోచన్లకి కేంద్రబిందువు 'శ్రీవల్లి'. అందుకే అవన్నీ ఆమె చుట్టూనే తిరుగుతున్నాయ్.

ఆరునెలల క్రితం తన జీవితంలోనికి... ఓ ఎదురు చూడని వసంతంలా ప్రవేశించింది. అప్పట్నుంచీ తన జీవితంలో చైత్రమాసపు నవ్వడి!

లేలేత పుప్పొడి రేణువుల 'సు'వాసనలు, కోయిలల కుహూ రవలా... వాటిని అనుకరిస్తూ పిల్లలు చేసే 'కుహూ' ధ్వనులు...తనలో ఏదో నూతన తేజం...ఉగాది సంబరంలా!

ప్రొద్దుటే లేవడం, పిల్లల అరుపులు.. భార్యామణి చికాకులు.. ఆ తర్వాత ఆఫీసు... మామూలు సాయంత్రాలు.. పిల్లల హోం వర్కులు.. రాత్రుళ్ళు ఓ గంటసేపు టీవీతో కాలక్షేపం, ఇదీ ప్రతిరోజూ యాంత్రికంగా సాగిపోయే ఁ జీవితం!

తనది ఓ ప్రైవేటు బ్యాంకులో బ్రాంచిమేనేజర్ ఉద్యోగం. నాలుగంకెల జీతం. అదిగాక ప్రతినెలా బ్రాంచిడిపాజిట్ల సేకరణ టార్గెట్‌ల మీద 'ఇన్సెంటివ్స్'...డిపాజిట్‌ల సేకరణకు, 'లోన్' రికవరీల కోసం ఫీల్డులోనికి వెళ్ళేటప్పుడు వచ్చే టి.ఏ. మరియు డి.ఏ.ల బెనిఫిట్స్ ఇవన్నీ కలిపి తన జీతం అయిదు అంకెల్లో వుంటుంది.

ఆఫీసులో తనకొక ఏసీ చాంబర్...తన కింద

సుమారుగా ఇరవైమంది స్టాఫ్!

ఆఫీసులో స్టాఫ్ అందరితోనూ సరదాగా ఁంటూ...మంచి రిలేషన్స్ మెయింటైన్ చేస్తుంటాడు తను.

తనలో వున్న ఆ చొరవ...డామినేటింగ్ ౕ రే, జాబ్‌లో ఆ 'పొజిషన్'కి తీసుకెళ్ళాయి.

ఒకరోజు తను చాంబర్‌లో కూర్చుని ఏవ ఫైల్స్‌ని చూస్తున్నాడు.

''మే ఐ కమిన్'' ఓ తీయని గొంతు..వీ ు మీటినట్లుగా!

''యస్ కమిన్''

స్ప్రింగ్ డోర్‌ని తోసుకుంటూ ఓ 'జంట' ోనికొచ్చింది.

ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నారు.

విషయం ఏమిటన్నట్లుగా వాళ్ళవైపు చూసె కు సుధాకర్.

''నా పేరు శ్రీవల్లి!...ఈయన నా హజ్బె ్. పేరు నారాయణరావు''

అదే మొదటిసారి చూడటం శ్రీవల్లిని.

కొట్టొచ్చినట్టుగా వున్న అందం ఆమెది. ైనా మగవాళ్ళు ఆమెని చూసారంటే 'మళ్ళీ' చూస్తారు.

గుండ్రని ముఖం, మీనాల్లా అటూ ఇటూ ందంగా కదిలే కళ్ళు..కోటేరే సిన ముక్కు...దొండపండులాంటి పెదవుల అందంగా వున్న చిన్న నోరు...ఎత్తైన 'ఎద'సంపద, ఇవన్నీ ఆమె సం దలు!!

''ఈ మెయిన్‌రోడ్డు చివర టర్నింగ్‌లో వ ఇల్లు సార్! మేం ఒక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని మెయింటెన్ చేస్తున్నాం! అ అప్పడాలు, వడియాలు, పచ్చళ్ళు తయారు చేసి పాకెట్‌లలో వాటిని ఏరియాలో అన్ని షాపులకు సప్లై చేస్తుంటాం''

ఆమె అలా మాట్లాడుతుంటే, ఆమె చెవు న్న జూంకాలు అటూ ఇటూ గుడిగంటల్లా అందంగా కదుల్తున్నాయి.

మధ్య మధ్యలో 'ఫేన్' గాలికి ఎగురుతు ముంగురులను సుతారంగా సుకుమారమైన చేతి వేళ్ళతో వెనక్కి...చెవుల పక్కకి నెడుతోంది.

ఇంట్లో ఆమెది డామినేటింగ్ కారెక్టర్‌లా వుంది.

ఎక్కువగా 'ఆమే' మాట్లాడుతోంది. పక్కన ఆమెభర్త కామ్‌గా కూర్చు న్నాడు.

బాగా వృత్తిలో కష్టపడే వ్యక్తిలా వున్నాడు...

''అదే వ్యాపారంలో పెట్టుబడి కోసం ఓ ఇరవై అయిదువేలు కావలసి వచ్చాయ్! అందుకోసం మీ బ్యాంకుకి వచ్చాం''

''అయితే, ష్యూరిటీగా ఏం పట్టుకొచ్చారు?''

''ఇంటి కాగితాల్ని!'' అంటూ తన బ్యాగ్‌లోంచి కొన్ని కాగితాల్ని తీసి సుధాకర్‌కి అందించింది.

అన్నిటిని పరిశీలనగా చూసాడు సుధాకర్.

టైటిల్ డీడ్...రైట్స్ అన్నీ సరిగ్గానే ఉన్నాయ్!

''అయితే, ఈ కాగితాల్ని నేను మా లాయర్‌కి పంపిస్తాను, లీగల్ ఒపీని యన్‌కి. మీ దగ్గర జిరాక్స్ కాపీలుంటే నాకివ్వండి'' అంటూ ఒరిజనల్స్‌ని ఆమె కిచ్చేసాడు.

ఆమె మళ్ళీ జిరాక్స్ కాపీలని బ్యాగ్‌లోంచి తీసి అతని ముందుకు తోసింది.

''మీరెలాగయినా లోన్ వచ్చేట్టుగా చెయ్యండి! ప్లీజ్'' విన్నవింపుగా అడి గింది.

''రేపు సరిగ్గా ఇదే టైంకి రండి!''

భార్యా భర్తలిద్దరూ 'థాంక్స్' చెప్పేసి వెళ్ళిపోయారు.

★★★

ఆ తర్వాత

రెండు రోజులకి పాతికవేలు లోన్ శాంక్షన్ చేసాడు సుధాకర్.

అదీ శ్రీవల్లితో అతని పరిచయం!

లోన్ 'ఇంట్రస్ట్' కట్టడానికి వచ్చిన ప్పుడల్లా ఆమె తన చాంబర్‌లోనికి వస్తూంటుంది.

పిచ్చాపాటి మాట్లాడుతూ, ఓ అర గంట మాట్లాడి...కాఫీ తాగి వెళ్తూం టుంది.

''మీ 'మిసెస్'ని పిల్లల్ని తీసుకుని మా ఇంటికి ఒకసారి రావచ్చుగా!'' ఆహ్వానించింది.

ఆ తర్వాత, ఒకరోజు పిల్లలిద్దర్నీ తీసుకుని శ్రీవల్లి ఇంటికి వెళ్ళాడు సుధాకర్.

తనకూ్కడా ఒక పాప. సెవెన్త్ చదువుతోంది.

ఇక అప్పట్నుంచీ అవకాశం చిక్కి నప్పుడల్లా తనే వాళ్ళింటికి వెళ్తు న్నాడు.

లోన్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కూడా తనే ఇంటికెళ్ళి కలెక్ట్ చేస్తున్నాడు.


ఎప్పుడూ శ్రీవల్లి రెండే రెండు 'టాపిక్'లు మాట్లాడుతుంది.

ఒకటి తన వ్యాపారం!

రెండు తన 'పాప' సెవెన్త్‌క్లాస్ స్టడీస్!!

## యాంటీ వైరస్ సోప్స్

రోజూ స్నానానికి ఉప యోగించే సబ్బులన్నీ వైరస్‌ను దూరం చేస్తాయని నమ్ముతారు చాలామంది. అయితే మనం రోజూ వాడే సబ్బులలో ఉండే రసాయనాలు బ్యాక్టీరియాను అంతగా తొలగించలేకపోతున్నా యని ఈ మధ్య జరిగిన వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తు న్నాయి. తరుచుగా జలుబుతో బాధపడే వారు యాంటీ వైరస్ సోప్స్‌ను వాడాలని సలహా ఇస్తు న్నారు వైద్యులు. చేతులు, కాళ్ళను రెగ్యులర్‌గా వాష్ చేసు



కున్నా బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు అంత తేలిగ్గా నాశనం కావటం లేదని వారు చెబుతున్నారు. మనం వాడుతున్న సబ్బులు వివిధ వ్యాధులను కలుగజేసే సూక్ష్మజీవులపై ప్రభావం చూపలేకపో తున్నాయని పరిశోధనలో తేలింది. అందుకే చాలామంది ఇపుడు యాంటీ వైరస్ సోప్స్‌ను ప్రిఫర్ చేస్తున్నారు. అంతేకాదు లిక్విడ్ డిష్ వాషింగ్ సబ్బులు మామూలు వాటికంటే వం శాతం బాగా పనిచేస్తున్నాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. తరుచుగా చేతులు, కాళ్ళను యాంటీ-వైరస్ సబ్బులత వాష్ చేసుకోవడం ద్వారా కొన్ని వ్యాధులనుంచి మనల్ని మనం కాపా డుకోవచ్చు.

అంతే!!

సుధాకర్ ఆమె మాటల్ని మొదట్లో వాడు, కానీ ఆ తర్వాత వినడం మానేసాడు. కేవలం ఆమెని చూడటం క మే వెళ్తున్నాడు.

ఆమె తనతో మాట్లాడుతూ వుంటే. ఆమె అందాల్ని.. 'ఎద' ఎత్తుల్నీ కొలుస్తుండే వాడు.

ఆమె ఎప్పుడూ ఇంటి దగ్గర పల్చటి టీ వేసుకుంటూ వుంటుంది.

భుజం మీద మాత్రం ఓ 'టవల్'ని న్నీలా కప్పుకుంటుంది.

పల్చటి నైటీలోంచి...నాభి పక్కన ఓ ట్టుమచ్చ సుధాకర్‌ని ఎప్పుడూ కవ్విస్తూ వుంటుంది.

యాంత్రికంగా సాగిపోయే జీవితంలో ఓ చిన్న 'డైవర్షన్'!

మనస్సు స్థిరంగా వుండటం లేదు... ఫీసు పనిమీద లగ్నం కావటం లేదు.

ఇంటిదగ్గర తనకి శృంగార సుఖాల్ని ందించే..మరీ అంత అందగత్తె కాక పోయినా ఓ భార్య వుంది.

మనసు 'గాడి' తప్పుతోంది...ఏదో తప్పు' చేయాలన్పిస్తోంది.

కానీ, ఆమె 'రెస్పాన్స్' ఎలా వుంటు రోనన్న భయం!

'స్టేటస్'కి భంగం కలుగుతుందేమో న్న పిరికితనం!

ఎందుకో...రోజుకి ఒక్కసారన్నా శ్రీ ల్లిని చూడకుండా వుండలేకపోతు న్నాడు సుధాకర్.

ఎన్నాళ్ళిలా?

అందుకే-

ఏమైతే...అయింది...ముందుకు ప్రొ డ్ కావాలనే నిర్ణయించుకున్నాడు.

అదే ఆరోజు తనకొచ్చిన 'ప్రాబ్లెమ్'!

''సార్! ఈ పేపర్స్ చూస్తారా..!'' ప్యూన్ మాటల్తో ఆలోచన్లనుంచి బయట పడ్డాడు సుధాకర్.

సాయంత్రం ఆఫీసు అయిన తర్వాత మళ్ళీ శ్రీవల్లి ఇంటికెళ్ళాడు సుధాకర్.

''ఏంటో మీరు నాకు అర్థం కావటం దు. ఈ మధ్య రెండురోజుల్నుంచీ రావడం మానేసారు. కానీ...ఇవాళ రెం సార్లు ఇంటికొచ్చారు'' అంది శ్రీవల్లి.

ఇంట్లో ఎవరూ లేనట్లుగా వుంది... ంటి అలికిడి లేదు.

మంచమ్మీద కూర్చుని ఏవో లెక్కలు రాసుకుంటోంది తను.

టీపాయ్ మీదున్న పేపర్‌ని తిరగేస్తు డన్న మాటే కానీ, పేపర్ మీద నుంచి తన దృష్టినంతా ఆమె మీదనే నిల డు.

మామూలుగానే ఆమె పల్చటి నైటీల వుంది.

మీద...చున్నీలా అడ్డంగా ఒక టవల

ఎన్నిసార్లు చూస్తున్నా తనివి తీరని దం!!

ఎత్తైన వక్షద్వయం..గుండ్రంగా వున్న భుజాలు...బలంగా వున్న చేతులు!

ఇంక ఆవేశాన్ని ఆపుకోలేక పోయాడు.

విపరీతమైన తమకంతో వూగిపోతు చేతిలో వున్న పేపర్‌ని గిరాటేసి శ్రీవల్లి వైపు కదిలాడు.

ఆమెచేతిలోని పుస్తకాన్ని లాక్కొని కింద పడేసి...ఆమెని మంచమ్మీదకి తోసాడు.

నుదిటి మీద ఒక ముద్దు...ఆ తర్వాత కళ్ళమీద...చెంపల మీద..చుబుకం మీద... పెదవుల మీద...మెడ వంపుల మీద..ముద్దుల వర్షాన్ని కురిపిస్తున్నాడు.

చేతులతో ఆమెని గట్టిగా అదిమి పట్టుకున్నాడు.

ఎలాగైనా ఇవాళ తన దాన్ని చేసుకోవాలన్న 'టైం'లో ఆమె తనని విడిపించుకుంటూ...సుధాకర్‌ని బలంగా తోసేసి, ఒక్కుదుటున లేచి పక్కగదిలోనికి వెళ్ళి తలుపు వేసుకుంది.

ఒక్కసారిగా తమకంలోనుంచి బయటపడ్డాడు.

కుర్చీలో కూర్చుని...గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

లోపలి అలజడి తగ్గిన తర్వాత...ఇంటికి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రంతా ఆలోచనల్లోనే గడిచిపోయింది, సుధాకర్‌కి నిద్రపట్టలేదు.

మరుసటి రోజు ఆఫీసుకెళ్ళి సీట్లో కూర్చున్న తర్వాత...ప్యూన్ వచ్చి ఓ ఉత్తరాన్ని అందించాడు.

''సార్!...రోజూ మీ దగ్గర కొస్తుంటారే శ్రీవల్లిగారు ఈ ఉత్తరం మీకిమ్మన్నారు.

ప్యూన్ వెళ్ళిన వెంటనే 'లెటర్'ని తెరిచి చదవడం ప్రారంభించాడు...ఏమున్నదో నన్న ఆతృతతో!

''స్నేహితుడా!!

ఈ వుత్తరాన్ని ఆసాంతం చదవండి!

నాకు చిన్నప్పుడే మా మామయ్యతో పెళ్ళయింది. అంటే మేనరికం! ఇరవై ఏళ్ళకే నేను తల్లినయ్యాను. ఇప్పుడు నా వయసు ముప్పై రెండేళ్ళు.

సంసార సుఖంలో నాకు లోటులేదు. మా ఆయన మంచి శృంగార పురుషుడే! ఇంకా ఆయన ఈ విషయంలో చాలా ఫాస్ట్. బయటకు ఏమీ తెలీనట్టుగా కనబడతారు. ఆ విషయంలో ఆయనదే పైచేయి. 'సెక్స్' పరంగా జీవితంలో అసంతృప్తి లేదు.

ప్రేమలోని తీయదనం- విరహంలోని బాధ నాకు తెలిసినట్టుగా ఇంకెవరికీ తెలీదు. ఎందుకంటే మాకున్నది ఒకే ఒక పాప! అది స్కూల్‌కైనా, ట్యూషన్‌కైనా వెళ్ళి 'టైం'కి తిరిగి రాకపోతే నేను పడే బాధ ఎవరికీ తెలీదు. ఎందుకంటే...అదంటే నాకు పంచప్రాణాలు. దాని తర్వాతే ఎవ్వరైనా నాకు. అందుకే అది టైంకి రాకపోతే నాలో కంగారు...బాధ!! ఈ విషయంలో నిజమైన ప్రేమ నాది. ఇక ఎలాంటి 'ప్రేమ' నాకొద్దు.

అయితే స్నేహంలోని మాధుర్యం మాత్రం నాకు తెలీదు.

చిన్నప్పుడే పెళ్ళి జరగడం వలన భర్తే నాకు స్నేహితుడు. బయట స్నేహితులెవరూ లేరు.

ఎందుకో మీతో స్నేహం చెయ్యాలన్పించింది. అందుకే ఆ తర్వాత 'ఎమౌంట్' వున్నా మీ బ్యాంకు లోను తీర్చలేదు. మిమ్మల్ని కలవటం కుదరదని. లోన్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడానికి వచ్చినప్పుడల్లా మిమ్మల్ని కలిసేదాన్ని. ఈ విషయంలో కూడా నాది నిజమైన స్నేహం! కానీ నిన్న మీ ప్రవర్తనకి నేను చాలా 'అప్‌సెట్' అయ్యాను.

అందుకే- ఇలాంటి స్నేహం నాకొద్దు.

మీరలా ప్రవర్తిచినా సరే ఇంకా మీరంటే మనసు మూలల్లో ఎక్కడో ఇష్టంగా వుంది! ఒక స్నేహితుడిలా కల్మషం లేకుండా నాతో వుండండి! లేకపోతే మా ఇంటికి రావద్దు. ఇక జీవితంలో ఎవరితోనూ స్నేహం చెయ్యను.

ఇట్లు మీ స్నేహితురాలు

శ్రీవల్లి

★

